క్లుప్తంగా

ఓటు హక్కు వినియోగించుకోవాలి


ఓటు హక్కు వినియోగించుకున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత కొలకలూరి ఇనాక్

తిరుపతి సిటీ: ప్రజాస్వామ్యం పూర్తి స్థాయిలో పరిరక్షింపబడాలంటే వందశాతం పోలింగ్ నమోదు కావాలని పద్మశ్రీ అవార్డు గ్రహీత, జ్ఞానపీఠ్ మూర్తి దేవీ అవార్డు గ్రహీత కొలకలూరి ఇనాక్ అభిప్రాయపడ్డారు. సోమవారం స్థానిక మహిళా వర్సిటీలో ఏర్పాటు చేసి పోలింగ్ కేంద్రంలో ఆయన తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ఓటింగ్ శాతం పెంచేందుకు పలు అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నారన్నారు. కానీ ప్రధానంగా నగరాలలో ఓటింగ్ శాతం ఆశించిన స్థాయిలో నమోదు కాకపోవడం బాధాకరమన్నారు. యువత ఓటు హక్కు వినియోగంపై చైతన్యవంతులై తమ సమీప బంధువులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సి అవసరం ఉందన్నారు. తన వయస్సు 85ఏళ్లు అని, కేవలం ఓటు వేయడానికి హైదరాబాదు నుంచి తిరుపతికి రావడం జరిగిందన్నారు. రాజ్యాంగం కల్పించి ఓటు హక్కును విధిగా ప్రతి పౌరుడు వినియోగించుకోవాలని కోరారు.

మొరాయించిన ఈవీఎంలు

పాకాల: మండలంలోని 54 పోలింగ్ కేంద్రాలలో ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది. సోమవారం ఉదయం 7 గంటలకు సార్వత్రిక ఎన్నికలు ప్రారంభం కావాల్సి ఉండగా ఈవీఎంలు మొరాయించగా పలు కేంద్రాల్లో ఎన్నికల ప్రారంభం ఆలస్యం అయింది. ముఖ్యంగా కుక్కలపల్లి, పాకాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మద్దినాయనపల్లి, నేలదానిపల్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలలో ఈవీఎంలు మొరాయిండంతో, టెక్నీషియన్స్ వాటిని బాగు చేసిన తరువాత పోలింగ్‌ని ప్రారంభించారు. ముందస్తు చర్యలలో భాగంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కెమెరాలను ఏర్పాటు చేశారు. ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది. కొన్ని పోలింగ్ కేంద్రాల్లో 8 వరకు కొనసాగింది.

ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

భాకరాపేట: చిన్నగొట్టిగల్లు, ఎర్రావారిపాళెం మండలాల్లో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. సోమవారం ఉదయం ప్రారంభమైన ఎన్నికల ప్రక్రియలో ఓటర్లు ముందుగానే క్యూలైన్లలో వేచి ఉన్నారు. ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు పటిష్ట భద్రత ఏర్పాట్లను ఎన్నికల కమిషన్ చేపట్టింది. చిన్నగొట్టిగల్లు మండలంలో 25, ఎర్రావారిపాళెం మండలంలో 29 పోలింగ్ కేంద్రాలలో జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ప్రతి పోలింగ్ కేంద్రం వెబ్‌కాస్ట్ పరిధిలో ఓటింగ్ చేపట్టారు. అవసరమైన పోలీసు సిబ్బంది పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించారు. భాకరాపేట కేంద్రంలో టీడీపీ నాయకులు క్యూలైన్లలో ప్రచారం చేస్తుండగా పోలీసులు వారించి బయటకు పంపడం మినహా ఎక్కడ చిన్నపాటి సంఘటనకు కూడా ఆస్కారం లేకుండా ఎన్నికలు ముగిశాయి.

ఆర్‌సీపురంలో 90 శాతం పోలింగ్

రామచంద్రాపురం: ఎన్నికల్లో ఆర్‌సీపురంలో 90 శాతం పోలింగ్ నమోదైనట్లు ఏఈఆర్‌ఓ ఉషారాణి అన్నారు. ఉదయం నెత్తకుప్పం, కమ్మకండ్రిగ, నెన్నూరు పోలింగ్ కేంద్రాలలో ఈవీఎంలు మొరాయించడంతో అర్ధగంట ఆలస్యంగా 7.30 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. దీంతో తోపులాటలు చోటుచేసుకున్నాయి. ఓటర్లు ఉదయాన్నే బారులు తీరి ఓటేసేందుకు ఉత్సాహం చూపారు. అనుప్పల్లి, సీకాలేపల్లి, బొప్పరాజుపల్లి, నూతిగుంటపల్లి, సీరామాపురం కేంద్రాల్లో చెదురుమదురు ఘటనలు చోటు చేసుకున్నాయి.

గోపూజ నిర్వహిస్తున్న టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి


సామాన్యుడిలా ఓటర్లతో కలిసి క్యూలైన్‌లో ఓటు వేసేందుకు నిలబడ్డ భూమన


ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే సతీమణి భూమన రేవతి, మోనీషా , నేహా


తిరునగరిలో ఓటరు ఉత్సాహం


తిరుపతిలోని తిమ్మినాయుడుపాలెంపాలెం ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్


పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లకు భూమన కరుణాకరరెడ్డి అభివాదం


ఓటు హక్కు వినియోగించుకున్న తిరుపతి రిటర్నింగ్ అధికారి అదితిసింగ్

పేదోళ్లంతా జగన్ పక్షమే..

- తిరుపతిలో ఎన్నికలు ఆపేందుకు చిత్తూరు రౌడీల కుట్రలు
- సంక్షేమం, అభివృద్ధే మళ్లీ జగనన్నను గెలిపిస్తాయి
- తిమ్మినాయుడుపాళెం హరిజనవాడలో ఓట్లు వినియోగించుకున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, అభినయ్, కుటుంబ సభ్యులు


పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్


ఓటువేస్తున్న టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి



తొలి ఓటు వేసిన యువతి ఉత్సాహం

తిరుపతి మంగళం: అనేక సంక్షేమ పథకాలతో లబ్ధి పొంది సీఎం జగనన్న అధికారంలో ఉంటే జీవితంలో ఏ కష్టం రాదని భావించిన పేదోళ్లంతా జగనన్న పక్షాన ఉన్నారని, చంద్రబాబుకు కొమ్ముకాసే పెత్తందారులంతా టీడీపీ పక్షాన ఉన్నారని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి స్పష్టం చేశారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తిరుపతి పరిధిలోని తిమ్మినాయుడుపాళెం హరిజనవాడలో సోమవారం ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, తిరుపతి వైఎస్‌ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ తన కుటుంబ సభ్యులతో హరిజనవాడలోని తమ కుటుంబ సభ్యులుగా భావించే దళితులతో కలిసి క్యూలో నిలబడి తమ ఓటును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కరుణాకరరెడ్డి మాట్లాడుతూ చిత్తూరు నుంచి 2 వేల మందిని తీసుకొచ్చి అల్లర్లు సృష్టించి ఎన్నికలను ఆపేందుకు కూటమి నాయకులు కుట్రలు చేశారన్నారు. దీనిపై ఎన్నికల కమిషన్ ఫిర్యాదు చేయడంతో ప్రతి బూత్‌లో పోలీస్ సెక్యూరిటీ పెట్టి ఎన్నికలను సజావుగా జరిగేలా చర్యలు తీసుకున్న ఎన్నికల కమిషన్‌ను అభినందిస్తున్నామన్నారు. తిరుపతి ప్రజలంతా అభినయ్ చేసిన అభివృద్ధికే మద్దతుగా ఉన్నారని స్పష్టం చేశారు. రాష్ట్రంలో జగనన్న, తిరుపతిలో అభినయ్ గెలవడం తథ్యమన్నారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ మాట్లాడుతూ గత ఐదేళ్ల జగనన్న పాలనలో అందించిన సంక్షేమం, తిరుపతిలో మునుపెన్నడు లేని విధంగా చేసిన అభివృద్ధికి ప్రజలంతా వైఎస్‌ఆర్ సీపీకి ఓట్లు వేసి గెలిపిస్తున్నారన్నారు. రాష్ట్రంలో జగనన్నను, తిరుపతిలో తనను గెలిపిస్తున్నారన్నారు. జగనన్న తిరిగి ముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు. పేద ప్రజలంతా జగనన్న సంక్షేమ పాలననే కోరుకుటున్నారని తెలిపారు. ఎన్నికల కమిషన్ ప్రత్యేక చర్యలు చేపట్టారన్నారు.


సెవెన్ హిల్స్ హై స్కూల్ పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేందుకు ఎగబడుతున్న ఓటర్లు






ఓటు వేసేందుకు సహాయకులతో తరలి వస్తున్న వృద్ధులు




తిరుపతిలోని తిమ్మనాయుడుపాలెం హరిజనవాడలో ఉదయం 7 గంటలకే పోలింగ్ కేంద్రం వద్ద ఓటు వేసేందుకు క్యూ లైన్‌లో బారులు తీరిన ఓటర్లు


ఓటు వేసేందుకు ఎగబడుతున్న ఓటర్లు

రాజమండ్రి నుంచి వచ్చి..చాలెంజ్ ఓటు వేసి..!

- ఓటు హక్కు ప్రాధాన్యతను చాటిన దంపతులు

తిరుపతి : ఎన్నికల్లో ఈ పర్యాయం పోలింగ్‌కు ఓటర్లు పోటెత్తారు. పట్టణంలో ఉండి కూడా స్థానికులు కొందరు పోలింగ్ రోజున ఓటింగ్‌కు ముఖం చాటేస్తూంటారు. ఇక పార్టీ, వ్యక్తుల మీద అభిమానం కొద్దీ ఎంతదూరంలో ఉన్నా శ్రమలకోర్చి వచ్చి ఓటు హక్కును వినియోగించుకునేవారు మరికొందరు. ఆ కోవకు చెందిన వారే వై.వెంకట నవీన్ కుమార్, నాగ సత్యవతి దంపతులు. కోస్తా జిల్లాలో పేరొందిన ఒక ప్రైవేటు శిక్షణా సంస్థలో పనిచేస్తున్న ఆయనను గత ఏడాది యాజమాన్యం తిరుపతిలోని శాఖకు బదిలీ చేసింది. దీంతో ఆయన తన భార్యాపిల్లలతో బైరాగిపట్టెడలో నివాసం ఉంటున్నారు. అలాగే ఆయన తన ఓటు హక్కును మచిలీపట్నం నుంచి, తన సతీమణి ఓటు హక్కును విశాఖపట్నం నుంచి తిరుపతికి ట్రాన్స్‌ఫర్ చేయాలని దరఖాస్తు చేశారు. బైరాగిపట్టెడలోవారు నివాసం ఉంటున్న చిరునామాతో ఓటరు కార్డులు మంజూరయ్యాయి. ఈ నేపథ్యంలో హఠాత్తుగా ఆయన్ను యజమాన్యం రాజమండ్రి శాఖకు బదిలీ చేయడంతో గత నెల తిరుపతి నుంచి దాదాపు 600 కిలోమీటర్ల దూరంలో ఉన్న రాజమండ్రికి కుటుంబంతో వెళ్లిపోయారు. అయితే ఓటు హక్కుకు ఉన్న ప్రాధాన్యతను వారు విస్మరించలేదు. రాజమండ్రి నుంచి ఆదివారం ఇక్కడికి చేరుకున్న దంపతులు తమ సహోద్యోగి ఇంట బసచేశారు. సోమవారం స్థానిక బైరాగిపట్టెడలోని రామానాయుడు మున్సిపల్ స్కూల్‌లో ఓటు హక్కును దంపతులిద్దరూ వినియోగించుకున్నారు. అయితే నవీన్ కుమార్ ఛాలెంజ్ ఓటు వేయడం కొసమెరుపు! తన ఓటరు కార్డు చూపినా దొంగ ఓటేమోనని పోలింగ్ బూత్‌లో కొందరు అభ్యంతరం వ్యక్తం చేశారని, దీంతో బూత్‌లో ఫారం–17 పూరించి, అధికారులకు ఇచ్చి, చాలెంజ్ ఓటు వేసినట్లు ఆయన 'సాక్షి'కి చెప్పారు. అయితే చాలెంజ్ ఓటు వేయడంలో చోటుచేసుకున్న జాప్యం వలన ఉరుకులు పరుగులతో దంపతులిద్దరూ రేణిగుంట రైల్వేస్టేషన్‌కు వెళ్లేసరికి వారెక్కవలసిన ట్రైన్ అప్పటికే వెళ్లిపోయింది. దీంతో 2 గంటల సేపు నిరీక్షించి మరో ట్రైన్‌లో స్వస్థలానికి బయల్దేరారు.



ఓటు వేసిన నవీన్..సత్య దంపతుల

ప్రశాంతంగా ముగిసిన పోలింగ్


ఓటేసేందుకు పరుగెడుతూ..


సమయం ముగియడంతో గేటుకు తాళాలు వేస్తున్న పోలీసులు


సమయం ముగుస్తుండడంతో పరుగులు తీస్తూ..

తిరుపతి తుడా: తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గంలో సోమవారం నిర్వహించిన పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు తిరుపతి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అదితిసింగ్ పోలింగ్కు పటిష్ట ఏర్పాట్లు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయించారు. దీంతో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. కూటమి అభ్యర్థులు అనేక ప్రాంతాల్లో రెచ్చగొట్టేందుకు చేసిన ప్రయత్నాలను వైఎస్‌ఆర్ సీపీ నాయకులు సంయమనంతో ఎదుర్కొన్నారు. కవ్వింపు చర్యలను పట్టించుకోకపోవడంతో చెదురుమదురు ఘటనలు మినహా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పోలింగ్ ముగిసింది. తమకు అనుకూలంగా ఓటింగ్ పడని చోట ఘర్షణలకు దిగితే వాటిని బూచిగా చూపించి రీపోలింగ్ చేయించుకునేందుకు కూటమి నేతలు పన్నిన పన్నాగం విఫలమైంది.

అక్కడక్కడా చిన్నపాటి ఘటనలు

సీకామ్ డిగ్రీ కాలేజ్ 250 పోలింగ్ స్టేషన్ వద్ద జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు కొడుకు జగన్ తన బలగంతో పోలింగ్ బూత్‌లోకి ప్రవేశించే ప్రయత్నం చేశాడు. అక్కడే ఉన్న 18 డివిజన్ వైఎస్‌ఆర్ సీపీ అధ్యక్షుడు శేఖర్‌రెడ్డితో పాటు ఏజెంట్లు ఆయన్ను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా పోలింగ్ కేంద్రంలోకి ఎలా వెళతారని ఆయనను గట్టిగా నిలదీశారు. జీవకోన, కొర్లగుంట ప్రాంతాల్లోని పోలింగ్ స్టేషన్లో వద్ద చిన్నపాటి వాగ్వాదం చోటుచేసుకుంది. అక్కడక్కడ కొంతమంది యువకులు దొంగ ఓట్లు వేసేందుకు ప్రయత్నం చేశారు కొన్ని ప్రాంతాల్లో వైఎస్‌ఆర్ సీపీ ఏజెంట్లు మరి కొన్ని ప్రాంతాల్లో కూటమి నేతలు దొంగ ఓటర్లను పట్టించారు. దొడ్డాపురం వీధిలోని పోలింగ్ స్టేషన్ల వద్ద దొంగ ఓట్లు వేసేందుకు వచ్చిన యువకులను సీఆర్‌పీఎఫ్ సిబ్బంది మోకాళ్లపై కూర్చోబెట్టి చావబాదారు. కూటమి అభ్యర్థి ఓటమి పాలవుతాడని తెలుసుకున్న జనసేన, టీడీపీ నేతలు సాయంత్రం పోలింగ్ స్టేషన్ నుంచి వెనుదిరిగారు. చాలా పోలింగ్ కేంద్రాల వద్ద ఆ పార్టీ నేతలు కనిపించకపోవడం చర్చనీయాంశమైంది.

క్లుప్తంగా

రాజమండ్రి నుంచి వచ్చి.. చాలెంజ్ ఓటు వేసి..!

- ఓటు హక్కు ప్రాధాన్యం చాటిన దంపతులు




ఓటు వేసిన నవీన్, సత్య దంపతులు

తిరుపతి : ఎన్నికల్లో ఈ పర్యాయం పోలింగ్‌కు ఓటర్లు పోటెత్తారు. పట్టణంలో ఉండి కూడా స్థానికులు కొందరు పోలింగ్ రోజున ఓటింగ్‌కు ముఖం చాటేస్తుంటారు. ఇక పార్టీ, వ్యక్తుల మీద అభిమానం కొద్దీ ఎంతదూరంలో ఉన్నా శ్రమల కోర్చి వచ్చి ఓటు హక్కును వినియోగించుకునే వారు మరికొందరు. ఆ కోవకు చెందిన వారే వై.వెంకట నవీన్ కుమార్, నాగ సత్యవతి దంపతులు. కోస్తా జిల్లాలో పేరొందిన ఒక ప్రైవేటు శిక్షణా సంస్థలో పనిచేస్తున్న ఆయనను గత ఏడాది యాజమాన్యం తిరుపతిలోని శాఖకు బదిలీ చేసింది. దీంతో ఆయన తన భార్యాపిల్లలతో బైరాగిపట్టిడలో నివాసం ఉంటున్నారు. అలాగే ఆయన తన ఓటు హక్కును మచిలీపట్నం నుంచి, తన సతీమణి ఓటు హక్కును విశాఖపట్నం నుంచి తిరుపతికి ట్రాన్స్‌ఫర్ చేయాలని దరఖాస్తు చేశారు. బైరాగిపట్టిడలోవారు నివాసం ఉంటున్న చిరునామాతో ఓటరు కార్డులు మంజూరయ్యాయి. ఈ నేపథ్యంలో హఠాత్తుగా ఆయన్ను యజమాన్యం రాజమండ్రి శాఖకు బదిలీ చేయడంతో గత నెల తిరుపతి నుంచి దాదాపు 600 కిలోమీటర్ల దూరంలో ఉన్న రాజమండ్రికి కుటుంబంతో వెళ్లిపోయారు. అయితే ఓటు హక్కుకు ఉన్న ప్రాధాన్యతను వారు విస్మరించలేదు. రాజమండ్రి నుంచి ఆదివారం ఇక్కడికి చేరుకున్న దంపతులు తమ సహోద్యోగి ఇంట బసచేశారు. సోమవారం స్థానిక బైరాగిపట్టిడలోని రామానాయుడు మున్సిపల్ స్కూల్‌లో ఓటు హక్కును దంపతులిద్దరూ వినియోగించుకున్నారు. అయితే నవీన్ కుమార్ ఛాలెంజ్ ఓటు వేయడం కొసమెరుపు. తన ఓటరు కార్డు చూపినా దొంగ ఓటేమోనని పోలింగ్ బూత్‌లో కొందరు అభ్యంతరం వ్యక్తం చేశారని, దీంతో బూత్‌లో ఫారం–17 పూరించి, అధికారులకు ఇచ్చి, చాలెంజ్ ఓటు వేసినట్లు ఆయన 'సాక్షి'కి చెప్పారు. అయితే చాలెంజ్ ఓటు వేయడంలో చోటుచేసుకున్న జాప్యం వలన ఉరుకులు పరుగులతో దంపతులిద్దరూ రేణిగుంట రైల్వేస్టేషన్‌కు వెళ్లేసరికి వారెక్కవలసిన ట్రైన్ అప్పటికే వెళ్లిపోయింది. దీంతో 2 గంటల సేపు నిరీక్షించి మరో ట్రైన్‌లో స్వస్థలానికి బయల్దేరారు.

ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

తిరుపతి తుడా: తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గంలో సోమవారం నిర్వహించిన పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఎన్నికల కమిషన్ అదేశాల మేరకు తిరుపతి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అదితిసింగ్ పోలింగ్కు పటిష్ట ఏర్పాట్లు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయించారు. దీంతో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. కూటమి అభ్యర్థులు అనేక ప్రాంతాల్లో రెచ్చగొట్టేందుకు చేసిన ప్రయత్నాలను వైఎస్సార్ సీపీ నాయకులు సంయమనంతో ఎదుర్కొన్నారు. కవ్వింపు చర్యలను పట్టించుకోకపోవడంతో చెదురుమదురు ఘటనలు మినహా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పోలింగ్ ముగిసింది. తమకు అనుకూలంగా ఓటింగ్ పడని చోట ఘర్షణలకు దిగితే వాటిని బూచిగా చూపించి రీపోలింగ్ చేయించుకునేందుకు కూటమి నేతలు పన్నిన పన్నాగం విఫలమైంది.



దామినేడు పోలింగ్ బూత్‌లో ఓటు హక్కు వినియోగించుకుని వస్తున్న తిరుచానూరు లక్ష్మీనగర్ కాలనీ వార్డు మెంబర్ రాజ్యలక్ష్మి, ప్రభాకుల పార్వతి - చంద్రగిరి



తుమ్మలగుంట కల్యాణ వెంకన్నను పూజిస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి, ఆయన తనయులు



క్యూలైన్‌లోని ఓటర్లకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

పోటెత్తిన ఓటర్లు



ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

- మండల వ్యాప్తంగా ఉదయం నుంచి రాత్రి వరకు ఓటర్ల క్యూ
- చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా ఎన్నికలు
- ఓటు హక్కును వినియోగించుకున్న ప్రముఖులు
- టీడీపీ నాయకుల రిగ్గింగ్‌ను అడ్డుకున్న వైఎస్సార్ సీపీ ఏజెంట్లు
- చంద్రగిరి వ్యాప్తంగా 75 శాతం ఓటు శాతం నమోదు

చంద్రగిరి: సుమారు రెండు నెలల నిరీక్షణకు సోమవారం తెరపడింది. సార్వత్రిక ఎన్నికల్లో కీలక ఘట్టమైన ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సోమవారం ఉదయం నుంచి మండల వ్యాప్తంగా ప్రారంభమైంది. ఉదయం 6.30 గంటల నుంచే ఓటర్ల తమ ఓటును వినియోగించుకోవడానికి పోలింగ్ బూత్‌లలో క్యూ కట్టారు. ఎండ వేడిమి దృష్ట్యా ఓటర్లను ఎటువంటి ఇబ్బందులు తలత్తెకుండా అధికారులు తగిన ఏర్పాట్లను చేశారు.

మొరాయించిన ఈవీఎంలు

చంద్రగిని మండల పరిధిలోని పలు చోట్ల ఉదయం ఈవీఎంలు మొరాయించాయి. ఏ.రంగంపేటలోని బూత్ నంబరు 113 వద్ద ఈవీఎం మొరాయించడంతో ఉదయం 8 గంటలైనా పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కాలేదు. మిట్టపాళెంలో ఉదయం ఎన్నికల అధికారులు నిదానంగా నిర్వహించడంతో పెద్ద ఎత్తున ఓటర్లు క్యూ కట్టారు. అదే విధంగా మండలంలోని పలు ప్రాంతాల్లో ఉదయం ఈవీఎంలు మొరాయించడంతో పోలింగ్ ప్రక్రియ ఆలస్యంగా ప్రారంభమైంది. మొత్తానికి సాయంత్రం 6 గంటల వరకు మండల వ్యాప్తంగా 75 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. మరో నాలుగు పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు జరుగుతుండటంతో మరింత పోలింగ్ శాతం పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

టీడీపీ నాయకుల దౌర్జన్యాలు, దొంగ ఓట్లు

ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఉదయం నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా సాగింది. అయితే మండల వ్యాప్తంగా టీడీపీకి ఎదురుగాలి వీయడంతో ఆ పార్టీ నాయకులు అడుగడుగునా దౌర్జన్యాలకు పాల్పడడం, దొంగ ఓట్లు వేయడానికి యత్నించారు. మండల పరిధిలోని ఐతేపల్లిలో టీడీపీ నాయకులు పోలీసు, ఎన్నికల అధికారులకు ప్రలోభాలకు గురి చేసి దొంగ ఓట్లకు యత్నించారంటూ వైఎస్సార్ సీపీ శ్రేణులు నిరసనకు దిగాయి. పుల్లయ్యగారిపల్లిలోని పోలింగ్ బూత్ వద్ద ఓ విద్యాసంస్థకు చెందిన విద్యార్థులతో దొంగ ఓట్లను వేయిస్తుండటంతో వైఎస్సార్ సీపీ శ్రేణులు పట్టుకున్నారు. దీంతో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. రంగంలోని ఫ్లయింగ్ స్క్వాడ్ దిగడంతో దొంగ ఓటర్లు పరుగులు తీశారు. చంద్రబాబు నాయుడు స్వంత పంచాయతీ కందులవారిపల్లిలో ఉదయం వైఎస్సార్ సీపీ ఏజెంట్‌పై టీడీపీ నాయకులు దాడికి పాల్పడ్డారు. ఈ క్రమంలో ఇరు వర్గాలు ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. ఇంతటితో ఆగకుండా సాయంత్రం వరకు వైఎస్సార్ సీపీ నాయకులపై కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. యథేచ్ఛగా పోలింగ్ బూత్‌కు 20 మీటర్ల దూరంలో ఉంటూ ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తూ వచ్చారు. అయితే ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వైఎస్సార్ సీపీ నాయకులపైనే విరుచుపడటంతో, ఆ పార్టీ నాయకులు మండిపడ్డారు. సీఐ రామకృష్ణ టీడీపీ నాయకులకు వత్తాసు పలుకుతూ, వైఎస్సార్ సీపీ శ్రేణులను టార్గెట్ చేశారంటూ మండిపడ్డారు. సమాచారం అందుకున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి కందులవారిపల్లి వద్దకు చేరుకుని, పోలింగ్ ప్రక్రియను ప్రశాంతగా సాగేటట్లు పోలీసులు చర్యలు తీసుకోవాలంటూ కోరారు. చిన్నరామాపురం పోలింగ్ బూత్ వద్ద టీడీపీ నేతలు దొంగ ఓట్లకు పాల్పడడంతో వైఎస్సార్ సీపీ ఏజెంట్లు గుర్తించారు. గెలవలేమనే అక్కసుతో దొంగ ఓట్లు వేయడంతో ఏజెంట్లు, వైఎస్సార్ సీపీ నాయకులు రీ పోలింగ్ నిర్వహించాలంటూ నిరసనకు దిగారు. రీపోలింగ్ నిర్వహిస్తేనే సంతకాలు చేస్తామంటూ ఏజెంట్లు భీష్మించుకుని కూర్చున్నారు. కందులవారిపల్లి పోలింగ్ కేంద్రంలో టీడీపీ నాయకులు నాగరాజు అనే వ్యక్తి ఓటును వేయడంతో, నాగరాజుకు ఓటు వేసే అవకాశం లేకుండా పోయింది. తన ఓటును వినియోగించుకోవడానికి పోలింగ్ బూత్ వద్దకు చేరుకున్న నాగరాజు, తన ఓటు మరొకరు ఎలా వేస్తారంటూ ఎన్నికల అధికారులను ప్రశ్నించాడు. దీంతో అక్కడే ఉన్న టీడీపీ నాయకులు దళితుడిపై దౌర్జన్యానికి దిగినట్లు బాధితుడు వాపోయాడు.

కొనసాగుతున్న పోలింగ్ సరళి

మండలంలోని పలు పోలింగ్ కేంద్రాల వద్ద రాత్రి 8 గంటల వరకు ఓటర్లు క్యూ కట్టారు. దీంతో పోలింగ్ ప్రక్రియ మరింత ఆలస్యంగా మారింది. మండల పరిధిలోని మల్లయ్యపల్లి, చిన్నరామాపుం, రామిరెడ్డిపల్లి, పనపాకం, ఎం.కొంగరవారిపల్లిలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు క్యూలో ఉండడంతో ఎన్నికల అధికారులు వారికి టోకెన్లను జారీ చేశారు.



ఓటు వేసేందుకు వేచి ఉన్న ఎమ్మెల్యే చెవిరెడ్డి, మోహిత్‌రెడ్డి



ఓటర్లకు చెవిరెడ్డి లక్ష్మి ఆత్మీయ అభివాదం



ఓటు వేసేసి వెలుపలికి వస్తూ...



తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంటలో ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు



ఓటు వేసేందుకు వచ్చిన దివ్యాంగుడు



ఓటింగ్ సరళిని పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి



ఓటు వేసేందుకు వెళుతూ...



కపిల ఆవుకు పూజ చేస్తున్న ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

మొరాయించిన ఈవీఎంలు



పాకాల మండలం పంటపల్లెలో ఓట్లు వేయడానికి బారులు తీరిన జనం

పాకాల: మండలంలోని 54 పోలింగ్ కేంద్రాలలో ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది. సోమవారం ఉదయం 7 గంటలకు సార్వత్రిక ఎన్నికలు ప్రారంభం కావాల్సి ఉండగా ఈవీఎంలు మొరాయించగా పలు కేంద్రాల్లో ఎన్నికల ప్రారంభం ఆలస్యం అయింది. ముఖ్యంగా కుక్కలపల్లి, పాకాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మద్దినాయనపల్లి, నేలదానిపల్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలలో ఈవీఎంలు మొరాయించడంతో, టెక్నీషియన్స్ వాటిని బాగు చేసిన తరువాత పోలింగ్‌ని ప్రారంభించారు. ముందస్తు చర్యలలో భాగంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కెమెరాలను ఏర్పాటు చేశారు. ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది. కొన్ని పోలింగ్ కేంద్రాల్లో 8 వరకు కొనసాగింది.

ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

భాకరాపేట: చిన్నగొట్టిగల్లు, ఎర్రావారిపాళెం మండలాల్లో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. సోమవారం ఉదయం ప్రారంభమైన ఎన్నికల ప్రక్రియలో ఓటర్లు ముందుగానే క్యూలైన్లలో వేచి ఉన్నారు. ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు పటిష్ట భద్రత ఏర్పాట్లను ఎన్నికల కమిషన్ చేపట్టింది. చిన్నగొట్టిగల్లు మండలంలో 25, ఎర్రావారిపాళెం మండలంలో 29 పోలింగ్ కేంద్రాలలో జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ప్రతి పోలింగ్ కేంద్రం వెబ్‌కాస్ట్ పరిధిలో ఓటింగ్ చేపట్టారు. అవసరమైన పోలీసు సిబ్బంది పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించారు. భాకరాపేట కేంద్రంలో టీడీపీ నాయకులు క్యూలైన్లలో ప్రచారం చేస్తుండగా పోలీసులు వారించి బయటకు పంపడం మినహా ఎక్కడ చిన్నపాటి సంఘటనకు కూడా ఆస్కారం లేకుండా ఎన్నికలు ముగిశాయి.



తిప్పిరెడ్డిగారిపల్లె పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు

ఆర్‌సీపురంలో 90 శాతం పోలింగ్



రామచంద్రాపురంలో పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు

రామచంద్రాపురం: ఎన్నికల్లో ఆర్‌సీపురంలో 90 శాతం పోలింగ్ నమోదైనట్లు ఏఈఆర్ఓ ఉషారాణి అన్నారు. ఉదయం నెత్తకుప్పం, కమ్మకండ్రిగ, నెన్నూరు పోలింగ్ కేంద్రాలలో ఈవీఎంలు మొరాయించడంతో అర్ధగంట ఆలస్యంగా 7.30 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. దీంతో తోపులాటలు చోటుచేసుకున్నాయి. ఓటర్లు ఉదయాన్నే బారులు తీరి ఓటు వినియోగించుకోవడానికి ఉత్సాహం చూపారు. అనుప్పల్లి, సీకాలేపల్లి, బొప్పరాజుపల్లి, నూతిగుంటపల్లి, సీరామాపురం పోలింగ్ కేంద్రాల్లో చెదురుమదురు ఘటనలు చోటు చేసుకున్నాయి.